## చిక్కడు—దొరకడు

గజలక్ష్మి, భజగోవిందం, శనివారం రాత్రి ఏదో ఒక సినిమా చూస్తారు. అందుకే శనివారం, భజగోవిందం భార్యతో సినిమాకు బయలు దేరాడు. వచ్చిన బస్సుఏదీ ఆగటం లేదు. ఆగినదాంట్లో ఖాళీయే వుండటం లేదు. జనం ఎక్కనివ్వటం లేదు. దిగనివ్వటం లేదు.

"ఇలా అయితే ఇక సినిమా చూసినట్లే?" అంది, గజలక్ష్మి దిగులుపడిపోతూ

"ఆనంద్ థియేటర్‌కి ఆటోలోపోతే అయిదు రూపాయలవుతయ్!" చెప్పాడు భజగోవిందం, భయంగా

"ఒక్కో టికెట్టుకు మరో అయిదు!" చెప్పింది గజలక్ష్మి

"పోనీ ఏదో నాక సినిమాకు పోతే ఏం?" అడిగాడు భజగోవిందం.

## కాలక్షేపానికి కథ

"అయితే ఒక పనిచేద్దాం! అదిగో చార్‌మినార్‌కు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్ వస్తోంది. ఎక్కువ మంది ఎక్కరు. అది ఎక్కుదాం!" చెప్పింది, గజలక్ష్మి

ఇద్దరూ ఎక్కి కొంత దూరం ప్రయాణం చేసి కండక్టర్ రాఁగానే "టాంక్ బండ్!" అన్నాడు, భజగోవిందం, డబ్బుతీసి.

"ఇది టాంక్ బండ్ వైపు పోదు...నెక్స్‌ట్ హాల్ట్ దిగి అక్కడ నెంబర్‌వన్ ఎక్కండి!" చెప్పాడు, విసుగ్గా కండక్టర్.

అప్పటికే ఎక్స్‌ప్రెస్ బస్ చాలాదూరం ప్రయాణం చేసింది.

"అయ్యో...తెలియక ఎక్కేమే!" అంటూ నొచ్చుకుంటూ, గజలక్ష్మి భర్తతో పాటు, బస్సు కండక్టర్ చెప్పిన హాల్టులో దిగింది.

అక్కడ ఓ సందులో వున్న థియేటర్‌లో 'చిక్కడు దొరకడు' సినిమా ఆడుతోంది.

"ఇది మనం చూడలేదు...పాత సినిమా ఏదైనా బాగానే వుంటుంది!" అన్నాడు భజగోవిందం. ఇద్దరూ నడిచారు.

కాని, అక్కడ జనం క్యూలముందు తిరణాల్లో ఇసుకవేస్తే రాలనట్టున్నారు. ఆడామగా ఎవరి టిక్కెట్లకోసం వాళ్ళు తిప్పలు పడుతున్నారు. ఇక లాభం లేదని భజగోవిందం భార్యకు రహస్యంగా చెప్పాడు—ఓ సంకేతం.

వెంటనే గజలక్ష్మి "అయ్యో నారవ్వల వుంగరం పోయింది. నారవ్వల ఉంగరం పోయింది. కాస్త వెతికి పెట్టండి బాబూ!" అంటూ గోలగా అరచి, వెతకసాగింది. క్షణాల్లో అందరూ రవ్వల వుంగరం కోసం వెతకసాగారు. భజగోవిందం టిక్కెట్లు తేలిగ్గా తీసుకుని గజలక్ష్మిని పిలిచాడు. తమ ఎత్తు పారినందుకు గజలక్ష్మి భర్తతో హాల్లోకి వెళుతూ మెడ తేలిగ్గా వున్నట్టుండి "అయ్యో! నామంగళసూత్రం పోయిందండీ!" అంది ఏడుస్తూ. భజగోవిందం తమా శ్రుతికలిపాడు.

—ఎం.డి.సౌజన్య

"నిజమే, నాకు చాలా ఖుషీగా వుంది. నీకెంత బహుమతి ఇచ్చినా తక్కువే. కాని ఒకమాట చెప్పు. ఈ రత్నకంబళిని, ఆ సంచినీ ఒకరి దగ్గరే బాగుచేయించావా? సంచీని కత్తిరించి మళ్ళీ సరిచేయగలిగే వారుండరని చెప్పావు కదా?"

ఉసాఫ్ బాదుషా కాళ్ళమీద పడ్డాడు. ఏడుస్తూ క్షమించమని మొర పెట్టుకున్నాడు.

మర్నాడు సభలో ఆరోజు తీర్పురోజున వచ్చినంతమంది ప్రజలూ వచ్చారు. ఉసాఫ్ - మాతియా వివాదం మళ్ళీ విచారణకి వచ్చింది కదా అని నగరమంతా అక్కడే చేరినట్లయింది.

ఉసాఫ్, మాతియా ఇద్దరూ ప్రభువుల ముందు చేతులు కట్టుకుని నుంచున్నారు.

బాదుషా గంభీరంగా, "మాతియా నీ మాటే నిజం. నువ్వు మా ఎదురుగా సంచీలో పెట్టిన పత్రాలే వేరు. ఫసిల్ బేగ్‌గారు చూసిన పత్రాలు వేరు. సంచీ తన దగ్గర వున్నపుడు ఉసాఫ్ దాన్ని కత్తిరించి దొంగపత్రాలను అందులో వుంచాడు. అందుకే నీకు అన్యాయం జరిగింది. ఇలా జరిగిందని ఉసాఫ్ నాతో చెప్పాడు. ఏమంటావ్ ఉసాఫ్?" అన్నాడు.

ఉసాఫ్ తల వంచుకుని "అవును ఖావంద్" అన్నాడు.

బాదుషా "మాతియా, ఇతను నీకు అన్యాయం చేశాడు. ఇతనికి ఎలాటి శిక్ష విధించాలో నువ్వే చెప్పు. నువ్వు కోరిన శిక్ష వేయిద్దాం. ఏనుగు చేత తొక్కిద్దామా? తల నరికిద్దామా? దేశ బహిష్కరణ విధిద్దామా? చెప్పు" అన్నారు.

మాతియా, "బాదుషా, అతనికి శిక్ష విధించమనడం మా మత సిద్ధాంతాలకి విరుద్ధం. తప్పు చేసినవాడు ఇవాళ దుఃఖిస్తాడు. తమరి దయవల్ల నేనింతవరకూ సుఖంగానే వున్నాను. తమరికి సమ్మతమైతే నాకు రావల్సిన మొత్తం నాకిప్పించండి. ప్రభువుల రాజ్యంలోని ఐశ్వర్యాన్ని వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తాను. ఉసాఫ్‌ఖాన్‌కి ఏ విధమైన ఇబ్బంది కలిగించటం నాకిష్టం లేదు. అతను మళ్ళీ నాతో భాగస్థుడిగా కలిసినా నాకేమీ అభ్యంతరం లేదు. మోసంలో సుఖం ఎప్పటికీ వుండదని ఈపాటికి తెలుసుకునే వుంటాడు. కాబట్టి ఇంకెప్పుడూ ఆ ప్రయత్నం చెయ్యడు. నా మనవి అంతే" అన్నాడు.

బాదుషా "నీ డబ్బు నీకు ఇప్పించడం సరే, కాని ఇతడిని శిక్షించకుండా వదిలెయ్యడం సరి కాదు. వజీర్, ఇతడిని గాడిద మీద ఊరేగించి ఇలా చేశాడని దండోరా వేయించి మాతియా ఇంటి దగ్గర వదిలెయ్యండి. ఉసాఫ్, ఇవాల్టినుంచి నువ్వు మాతియా బానిసవి. జాగ్రత్తగా మసులుకో" అని ఆజ్ఞాపించాడు.

రాజాజ్ఞ అమలు జరిగాక మాతియా ఉస్మాన్‌ని మర్యాదగానే చూసి తన దగ్గర ఉద్యోగంలో పెట్టుకున్నాడు.

సభ చాలించాక బాదుషా వజీర్, ఫసిల్‌బేగ్, ఇంకా కొంతమందితో ఇష్టాగోష్ఠిలో వుండగా అందరికీ బాదుషా ఈ సంగతెలా కనిపెట్టారన్న కుతూహలంతో వుండగా వజీర్ "బాదుషా, తమరు ఉసాఫ్ నుండి ఈ సంగతి ఎలా రాబట్టారు?" అనడిగాడు.

బాదుషా ఇలా చెప్పాడు.

"మాతియా మళ్ళీ వచ్చి ఫిర్యాదు చేశాడంటే వూరికే చెయ్యడు కదా! విచారణ జరుగుతుండగా నాకు ఇందులో ఏక్కడో లోపం జరిగిందని అనిపించింది. ఉసాఫ్ 'ఆ రత్నకంబళి సంచిని కత్తిరించి సరిచేయడం సాధ్యం కాదు కదా' అన్నాడు. అప్పుడు ఆ పని సులభ సాధ్యం కాదు గాని సంభవమై వుండొచ్చునన్న ఆలోచన కలిగింది. మాతియాకి అలాంటి ఆలోచన కూడా రాలేదు. అందుకే మాతియా మీద కోపంతో మాట్లాడినట్లు నటించి ఉసాఫ్‌ఖాన్‌కి భక్షి పదవి ఇప్పించాను. అతనికి వుద్యోగంలో పైకి వెళ్ళే ఆశ చూపిస్తూ కంబళి పాడయితే కఠిన శిక్ష పడుతుందన్న బెదురూ కలిగించాను. షిరాజ్ కంబళిని అతను చూడకుండా నేనే కొద్దిగా కాల్చివేశాను. అది ఎవరు కాల్చారోనని భయపడి సరిచేయించాడు. ఇంకేముంది? అడిగేసరికి దొంగతనం బయటపడింది."

"అయితే ఉసాఫ్ 'సంచీ కత్తిరించి సరి చేయించడం' అనే మాట అనేవరకు మీకు అతని మీద సందేహమే లేదా?"

"లేదు ఆ క్షణంలోనే అలా తోచింది. కంబళి కాల్చి సరిచేయిద్దామనే అతనికి భక్షి పదవినిచ్చింది."

"అయితే ఆ తరువాత నేను వచ్చి మాతియాతో కఠినంగా మాట్లాడ్డం, ఇతనికి పదవినివ్వడం తప్పని చెప్పినపుడు తమరి మనసులో ముందు ముందు జరగబోయేదంతా వుందన్నమాట."

"అవును, ఇక వూరికే నన్ను ప్రశ్నలడక్కండి. ఫసిల్‌గారు తమ తీర్పు విషయంలో ఉన్నతాభిమానం వుంచుకుని మానవమాత్రునికి మరోవిధంగా తీర్పు చెప్పడం సాధ్యం కాదన్నారు. నేనేమో మరోవిధంగా చేశాను మరి!" అన్నారు.

ఫసిల్ మొహం క్షణమాత్రం కళ తప్పింది. మరుక్షణంలో ఉజ్వలంగా వెలిగింది. "నేను ఇప్పుడూ అదేమాట చెబుతాను. ఈ తీర్పు మానవమాత్రులకు సాధ్యమైనది కాదు" అని వెనుకటి తమ అహంకారపు వ్యాఖ్యానాన్ని ఇవాళ పొగడ్తగా మార్చి వినయంగా మనవి చేసుకున్నాడు.

బాదుషా కోపం తెచ్చుకోలేదు. తాను నిరీక్షించిన జవాబు దొరికినందుకు అతని మొహంలో మందహాసం వెలిగింది.